SAGAR BOREWELLS
Ph: 7981075683, 9652246869
Pro. M.Rameshbabu
Mangalagiri

# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

## ఆగస్ట్ 6, 2021 న ఏపీ కేబినెట్ సమావేశం

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ ఆగస్టు 6న సమావేశం కానుంది.

సచివాలయంలో ఉదయం 11 గంటలకు జరిగే రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు.

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu.com rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015
అమరావతి (Amaravati) సంపుటి (Vol):6 సంచిక (Issue):35 పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం02-ఆదివారం08,ఆగస్ట్ 2021



## పీవీ సింధుకు-సీఎం జగన్ అభినందనలు

**రాజధాని వార్తలు, అమరావతి::** ఒలింపిక్స్ చరిత్రలో భారత్ తరఫున మహిళల వ్యక్తిగత విభాగంలో వరుసగా రెండు పతకాలు సాధించి కొత్త అధ్యాయం లిఖించిన బ్యాడ్మింటన్ స్టార్ క్రీడాకారిణి, తెలుగుతేజం పీవీ సింధుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన సింధును సీఎం జగన్ అభినందించారు. భవిష్యత్ ఈవెంట్స్‌లోనూ సింధు విజయాలు సాధించాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.



అమరావతి: **కాపు కార్పొరేషన్ ఛైర్మన్‌గా అడపా శేషు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమానికి మంత్రులు పేర్ని నాని, వెల్లంపల్లి, అవంతి శ్రీనివాస్ హాజరయ్యారు.**

'S' Rice Suppliers
'Eat Healthy'
Vijayawada - 9849741984

### ఈనెల 5 వ తేదీ న ఎయిమ్స్ ను సందర్శించనున్న సీఎం జగన్

**రాజధాని వార్తలు:** మంగళగిరి ఐయిమ్స్ నందు ఆగస్ట్ 5వ తేదీన సీఎం జగన్మోహనరెడ్డి గారు వన మహోత్సవానికి విచ్చేయనున్నారు. ఇటీవల మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే ,గుంటూరు జిల్లా కలెక్టర్ ,యస్‌పి ,ఐయిమ్స్ డైరెక్టర్, అదికారులు, ఎంటిఎంసీ తదితర అధికారులు కలిసి స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆగస్ట్ 5వ తేదీన జరగబోయే వన మహోత్సవానికి సి యం జగన్మోహనరెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేయనున్నారని తెలిపారు. దాదాపు 1000 మందితో మీటింగ్ ఏర్పాటుకు స్థలం పరిశీలించడం జరిగిందని, 2000 వేల మొక్కలు నాటడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.

# ప్రతిపక్ష పార్టీలన్నీ ఒకే వేదికపైకి...

- జాతీయ ప్రత్యామ్నాయం కు పావులు కదుపుతున్న దీదీ







**రాజధాని వార్తలు:**

2024 జనరల్ ఎలక్షన్స్ నాటికి బీజేపీ కూటమికి ఎదురు నిలిచే బలమైన కూటమిని తయారు చేసేందుకు ప్రతిపక్షాలు సంసిద్ధమవుతున్నాయి. ఈమేరకు జాతీయ స్థాయిలో ప్రయత్నాలు ఆరంభమవుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్టుకు కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం బెంగాల్ బెబ్బులి, ఒంటి చేత్తో పశ్చిమ బెంగాల్ లో అద్భుత విజయం సాధించిన మమత బెనర్జీ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ లో ముఖ్యనేతలను కలసి ఓ స్థూల అవగాహనకు వచ్చారు.

సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక, శరద్ పవార్, తదితర ప్రధాన పార్టీల నేతలను కలిశారు. తరచుగా ఢిల్లీ వస్తూ, పోతూ ఉంటానని మమత ప్రకటించడం విశేషం. దేశ వ్యాప్తం గా వ్యూహ కర్త గా పేరొందిన ప్రశాంత్ కిషోర్ ను కూడా ముగ్గు లోకి దించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కమ్యూనిస్ట్ లనూ, సౌత్ లోని తమిళనాడు అధికార పక్షాన్నీ కలుపుకు పోవాలన్న ఆలోచనలకు రూపం వస్తోంది.

అవసరమైతే ప్రశాంత్ కిషోర్ ను ప్రయోగించి ఏపీ సీఎం జగన్ ను కూడా ఈ కూటమిలోకి తీసుకురావాలన్న పట్టుదల కనపడుతోంది. ఎట్టి పరిస్థితులలో బీజేపీ వ్యతిరేక ఓటు చీలడానికి వీళ్ళేదన్న వాదన వినపడుతోంది.

ప్రధాన మంత్రి పదవి పై ఎవరూ పట్టుదలలకు పోకుండా, సంయమనం పాటిస్తూ, దేశ ప్రజలకు బలమైన ప్రత్యామ్నాయం ను చూపిస్తామని ఈ బృందం సంకేతాలు పంపుతోంది.

ఎంత వరకు ఈ ప్రయత్నాలు ఫలిస్తాయో వేచి చూడాలి.



# ఉద్యోగుల, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - సుబ్బరాజు





సుబ్బరాజును సన్మానిస్తున్న మంత్రి తానేటి వనిత

- ఉద్యోగులకు సహాయ సహకారాలు అందిస్తా- రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత

**రాజధాని వార్తలు,** విజయవాడ: ఏపీఎన్జీవో రాష్ట్ర ప్రచార కార్యదర్శి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఉన్నతోద్యోగి అడ్డాల సుబ్బరాజు పదవి విరమణ కార్యక్రమం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో శనివారం (31/07) గాంధీనగర్ లోని ఏపి ఎన్జీవో హెూంలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర స్త్రీ , శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత మహిళలు, బాల, బాలికల సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యో గులకు, వారికి అండగా నిలుస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులకు వ్యక్తిగతంగా, ప్రభుత్వ పరంగా సహాయ, సహకారాలు అందిస్తానని తానేటి వనిత అన్నారు. ఉద్యోగ సంఘ నాయకుడిగా సుబ్బరాజు అందించిన సేవలు చిరస్మరణీయమని మంత్రి తానేటి వనతి అన్నారు. తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ఆయన అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన ఉందని, వారికి పూర్తి సహాయ, సహకారం అందిస్తామని మంత్రి చెప్పారు. ఉద్యోగ సంఘాలలో మహిళలకు కూడా ప్రాధాన్యత కలిగిన పదవులు ఇవ్వాలని మంత్రి సూచించారు.

ఏపీ ఎన్జీవో సంస్థ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరిగే సేవలందిస్తున్న ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం తమ సమస్యల పట్ల సానుకూల అవలంబించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సుబ్బరాజు దంపతులను మంత్రి వనిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.వి శివారెడ్డి, ఉద్యోగ సంఘాల మాజీ అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణ జిల్లా వెస్ట్ ఎన్జీవో ఉద్యోగ సంఘాల అధ్యక్షులు ఎ. విద్యాసాగర్, ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, పరస్పర సహాయ సహకార హౌస్ బిల్డింగ్ సొసైటీ ఉద్యోగులు, తదితరులతో పాటు అనేకమంది ఏపీఎన్జీవో రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.





housing.emp@gmail.com 0866-2452129
Andhra Pradesh State Government Employees
Mutually Aided Cooperative House Building Society Ltd.
(Regd No. AMC/KNA/DCO/2016/122), Vijayawada

# కొనసాగుతున్న 'వైఎస్ఆర్ పెన్షన్ కానుక' పంపిణీ

- విజయవాడ భవానీపురం ప్రాంతంలో పెన్షన్లు పంపిణీ
- 60.50 లక్షల మందికి పింఛన్ల పంపిణీ



**రాజధాని వార్తలు, అమరావతి:** : ఆంధ్రప్రదేశ్‌లో 'వైఎస్ఆర్ పెన్షన్ కానుక' పంపిణీ కొనసాగుతోంది. ఆదివారం ఉదయం నుంచే వాలంటీర్లు పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యాప్తంగా 60,50,377 మందికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం రూ.1455.87 కోట్లు కేటాయించింది. 2.66 లక్షల మంది వాలంటీర్ల ద్వారా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది.

వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. బయోమెట్రిక్, ఐరిస్ విధానం ద్వారా లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తున్నారు. ఇంటి వద్దకే పెన్షన్ చేరుతుండటంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం 5 గంటల వరకు 77.03 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి అయ్యింది. నేటి నుంచి మూడు రోజుల పాటు పింఛన్ల పంపిణీ జరుగుతుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## వ్యవసాయం దండగన్న వ్యక్తి చంద్రబాబు: విష్ణువర్ధన్‌రెడ్డి

**రాజధాని వార్తలు,** విశాఖ: విశాఖపట్నం: పోలవరం ప్రాజెక్టు పెండింగ్ నిధులు ఇవ్వమని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. ఉత్తరాంధ్ర నీటిపారుదల ప్రాజెక్టులపై ఆదివారం బీజేపీ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించింది. ఎమ్మెల్సీ మాధవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టుకి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారని, ఆ ప్రాజెక్టు కోసం రూ.5 వేల కోట్లు ఖర్చు చేశారని పేర్కొన్నారు.

బీజేపీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయం దండగన్న వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు. రాయలసీమ ప్రాజెక్టులను చంద్రబాబు నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు.


**RAJADHANI CLASSFIED Ad. Call**

**9440662699 rajadhanivartalu.com**

### EDUCATION

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి 94930657
- విట్ యూనివర్సిటీ ఏపీ ఐనవోలు 0863-2370444
- SRM University AP, Neerukonda, 0863-2429299
- Kallam Engineering College, Guntur 0863-2119726

### VENDORS

- YSR Bahujana Sankchema Sangham, 6305479394
- సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి, 7881075683, 9652246869
- Ravikant , IT consulting 9908188454
- Divya Wedding Cards Vijayawada, 0866-2479651
- Films-direction Firoz, 9246400125
- Video Shooting Hareesh, 9666643567
- NRI Insurence needs call Naveen at 6305479394
- Galisa S Real Estate Amaravati, 7288851163
- Madhu Graphics Designer Hyderabad 6303728907
- Ecommerce Consulting call Naveen, 9008640610

### HOSPITALS

- Chintaluru Ayurvedam Dr.D.Vishwanath Visakhapatnam, 9032990138
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం,గుంటూరు జిల్లా 8008685824
- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, డా.యం.ఎ.రెహమాన్ విజయవాడ 0866-2475087
- Sastry Balm Ayur-Mangalagiri 7999959999
- Nuface Clinic Dr.Mehboob Shaik 9849122788
- A.Yesubabu Newcity Limb Ctr, Guntur 9951066705

### INSTITUTIONS

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్, 9394139239, 8143444459
- ఎఫ్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి info@ivis.net, 040-40038590
- APSSDC Helpline Tadepalli 8004252422
- ChaitanyaG.G. Bank Rayapudi, Guntur Dt. 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం 0866-2452129
- APNRT Helpline,Tadepalli 0863-2340678
- USA Smartdeals Gloves,masks, 2489965595
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి 9959308664
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి 994860855
- Digital Exponents, Kishore Reddy; 7793903754 digitalexponents.in

### CHARITABLE

- Immanuel Church, Inavolu 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- Santiduta ministries Mangalagiri, 9110521321
- Gnanandam,Inavolu Church, 8790878542
- SriSarada Peetham Visakhapatnam, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా అధ్యక్షులు గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054
- Design-Efliers & Letters Call Ram 9182147451

### పెళ్లి పందిరి

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్ అన్ని కులాల వారికీ వివాహ సంబంధముల కొరకు, సంప్రదించండి విజయవాడ - 985394613

**NANI SWEETS**
MANGALAGIRI
8374220220
9989229799

**AYYOOB BIRYANI HOUSE, Ibrahimpatnam 9502727306**


# ఈ నెల 15కల్లా అందుబాటులోకి..

- ఏపీ: డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లు.. పేరు నమోదు చేసుకుంటే చాలు
- డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ను తీసుకొస్తున్న ప్రభుత్వం
- ఈ నెల 15కల్లా అందుబాటులోకి..
- మోడల్ కెరీర్ సెంటర్లుగా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లు
- గ్రామ, వార్డు సచివాలయాలకు అనుసంధానం.. అక్కడే నిరుద్యోగుల పేర్ల నమోదుకు అవకాశం
- ఎప్పటికప్పుడు మెసేజ్‌ల రూపంలో ఉపాధి, జాబ్ మేళాల సమాచారం
- ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ లావణ్య వేణి వెల్లడి




**రాజధాని వార్తలు, అమరావతి:** ఉద్యోగ అవకాశాలు ఇకపై మీ వద్దకే రాబోతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ప్రాభవం కోల్పోయిన ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం జవసత్వాలు నింపుతోంది. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లను మోడల్ కెరీర్ సెంటర్లుగా మారుస్తోంది. అన్ని కేంద్రాలను అనుసంధానం చేస్తూ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ను అందుబాటులోకి తీసుకురాబోతోంది. వీటికి గ్రామ, వార్డు సచివాలయాలను అనుసంధానం చేస్తోంది. తద్వారా సచివాలయాల్లోనే పేర్లు నమోదు చేసుకునే వెసులుబాటును కల్పిస్తోంది.

ఈ విషయాన్ని ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ బి.లావణ్య వేణి తెలిపారు. నిరుద్యోగులు వారి గ్రామాల నుంచే.. దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ అవకాశాలు, జాబ్ మేళాలు, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యే విధంగా డిజిటల్ ఎక్స్ఛేంజ్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకున్న వివరాలు ఆయా జిల్లాలకే పరిమితమయ్యేవని పేర్కొన్నారు. ఇప్పుడు అన్ని జిల్లాల డేటాను.. కేంద్ర ప్రభుత్వానికి చెందిన కెరీర్ సర్వీస్ పోర్టల్‌తో అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. రెండు దశల్లో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని లావణ్య వేణి తెలిపారు.

### మెసేజ్‌లతో ఎప్పటికప్పుడు సమాచారం..

తొలి దశ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ను ఆగస్టు15 కల్లా అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు లావణ్య వేణి తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 23 ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ కేంద్రాల్లో ఇప్పటి వరకు ఉపయోగిస్తున్న అరుంధతి సాఫ్ట్‌వేర్ స్థానంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ అభివృద్ధి చేసిన నూతన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి.. అన్ని కేంద్రాలను అనుసంధానిస్తామని చెప్పారు. వచ్చే 15 రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు.

రాష్ట్ర సమాచారాన్ని కేంద్రానికి చెందిన కెరీర్ సర్వీస్ పోర్టల్‌కు అనుసంధానించే ప్రక్రియ కూడా జరుగుతోందన్నారు. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద కృష్ణా జిల్లాలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పేరు నమోదు చేసుకున్న వారికి.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని ఉద్యోగ అవకాశాల సమాచారం మెసేజ్‌ల రూపంలో ఎప్పటికప్పుడు వస్తుందన్నారు. జాబ్ మేళాలు, జాబ్ ఫెయిర్స్, ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రాథమిక సమాచారాలు కూడా తెలియజేస్తామని చెప్పారు. సర్టిఫికేట్స్ అప్‌గ్రేడ్ తదితరాలను సచివాలయాల నుంచే చేసుకోవచ్చని పేర్కొన్నారు.

### రెండో దశలో పరిశ్రమలు, కంపెనీలతో..

రాష్ట్రంలోని పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగ అవకాశాలు స్థానికులకే ఇవ్వాలన్న సీఎం వైఎస్ జగన్ నిర్ణయం మేరకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు లావణ్య తెలిపారు. రాష్ట్రంలోని పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి శాఖలతో పాటు విద్యా సంస్థలు, ఇతర శిక్షణ సంస్థలతో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ను అనుసంధానం చేయనున్నామని వివరించారు. విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు తెలిపే 'ఓవర్సీస్ మ్యాన్‌పవర్' పోర్టల్‌తో కూడా దీనిని అనుసంధానం చేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని కంపెనీలు ఏటా రిక్రూట్‌మెంట్ కేలండర్‌తో పాటు ఏటా చేపట్టిన నియామకాల వివరాలను ఆన్‌లైన్ ద్వారా తప్పనిసరిగా తెలియజేయాల్సి ఉంటుందన్నారు. దీని ద్వారా ఉద్యోగ అవకాశాలు ఏ రంగంలో అధికంగా ఉన్నాయన్న విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలు కలుగుతుందని చెప్పారు. రెండో దశ పనులు నెల రోజుల్లో పూర్తి చేయనున్నట్లు లావణ్య తెలిపారు.

# ముఖం చాటేసిన ఎమ్మెల్యే ఆర్కే

- కార్మికులను ఎందుకు ఆరెస్ట్ చేసారో ఆర్కే అడగాలి
- తమ జీతాలను ఇవ్వమని అడగటం నేరమా?
- కార్మికులను సెల్ లో వేయటం అనాగరిక చర్య
- జీతాల్లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కార్మికులు
- వెంటనే 5 నెలల జీతాల బకాయిలు చెల్లించాలి
- టీడీపీ నాయకులు డిమాండ్

**రాజధాని వార్తలు,** మంగళగిరి: తమకు జీతాలను చెల్లించాలని నిరసన వ్యక్తం చేస్తున్నఎంటీఎంసీ పారిశుధ్య కార్మికులను పోలీసులు అరెస్ట్ చేసి మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గం టీడీపీ నాయకులు స్టేషన్‌కు వెళ్ళి కార్మికులను, కార్మిక నాయకులను కలిసి సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ తమ జీతాలు ఇవ్వాలని కోరుతున్న కార్మికులను అరెస్ట్ చేసి సెల్ లో వేయటం అనాగరిక చర్య. పారిశుధ్య కార్మికులు చేసిన తప్పేంటి? వారు తమ జీతాలను ఇవ్వమని అడగటం నేరమా? అని నిలదీశారు.

**గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు కామెంట్స్:**

మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులకు 5 నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్మికుల కుటుంబ సభ్యులు తినటానికి తిండి లేక నానావస్థలు పడుతున్నారు. 6 నెలలకు పైగా మెడికల్ అలెవెన్స్‌లు ఇవ్వటం లేదు. సంవత్సర కాలంగా పారిశుధ్య కార్మికులకు ఇవ్వాల్సిన చేతి గ్లౌజులు, సబ్బులు, దుస్తులు వంటివి ఇచ్చేందుకు అధికారులు ఇబ్బంది పెడుతున్నారు.

గత వారం రోజులుగా తమ జీతాలు ఇవ్వాలని కార్మికులు వివిధ రకాలుగా నిరసనలు తెలుపుతున్నారు. ఈ నెల 29న మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి స్పందిస్తూ శుక్రవారం నాడు జీతాలు వేస్తామని చెప్పారు. కాని జీతాలు వేయలేదు. దీంతో పారిశుధ్య కార్మికులు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట తమకు జీతాలు ఇవ్వాలని కోరుతూ నిరసన తెలుపుతుంటే అదనపు మున్సిపల్ కమిషనర్ హేమమాలిని రెడ్డి పోలీసులను పిలిపించి కార్మికులను, కార్మిక నాయకులను అరెస్ట్ చేయించి సెల్‌లో వేయించారు.

24 మందిని ఒకే సెల్‌లో వేశారు. వారిలో 70 సంవత్సరాలు దాటిన వారు 10 మంది వరకు ఉన్నారు. హత్యలు, దోపిడీలు చేసిన వారిలా కార్మికులను సెల్‌లో వేయటం దుర్మార్గ చర్య,

ఒక్కో కార్మికునకు రూ. 85000 జీతం బకాయి ఉంది. జీతాలు రాకపోతే కార్మికులు ఎలా బ్రతకాలి. సీఎం జగన్ రెడ్డి నేనున్నానని ప్రగల్భాలు పలికారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మోసపూరిత వాగ్దానాలతో కార్మికులచే ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు ఆర్కే ముఖం చాటేశారు. కార్మికులను ఎందుకు అరెస్టు చేశారో ఆర్కే అడగాలి. ఇలాంటి పోకడ మంచిది కాదు. సీఎం నివాసం ఉన్న ఎంటీఎంసీ పరిధిలోని కార్మికుల పరిస్థితే ఇలా ఉంటే రాష్ట్రంలోని ఉద్యోగుల పరిస్థితి మరెంత దారుణంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చును.

కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చావలి ఉల్లయ్య, మంగళగిరి పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మంగళగిరి నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

- న్యాయవాది వృత్తిలో కూడా రాణించాలి...నూతక్కి డానీ రిటైర్మెంట్ సభలో ఎమ్మెల్యే ఆర్కే ఆకాంక్ష.

- దుగ్గిరాల మండలం పెద కొండూరు జడ్పీ హైస్కూల్ లో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్న నూతక్కి డేనియల్ కాంతారావు ఎలియాస్ డానీ రిటైర్మెంట్ సభ జూలై 30 వ తేదిన సదరు హైస్కూల్ ప్రాంగణం లో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ డానీ మాస్టారు త్వరలో న్యాయవాద వృత్తిలో ప్రవేశించనున్నట్లు గా తెలిసిందనీ ఆయన ఆ రంగంలో కూడా రాణించాలని తాను కోరుకుంటున్నానని అన్నారు.అవసరమైతే తక్కువ ఫీజు తో నా కేసులు వాదించాలని చమత్కరించారు. ఇంకా ఈ సభలో యస్ టి యు సంఘాల రాష్ట్ర, జిల్లా సంఘాల నేతలు, విద్యాశాఖాధికారులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.







శ్రీ నూతక్కి డేనియల్ కాంతారావు రిటైర్మెంట్ వీడ్కోలు సభలో ఆయన్ను అభినందిస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీమతి టీ. కల్పలత, ఎమ్మెల్యే ఆర్కే

vitap.ac.in
admission@vitap.ac.in
info@vitap.ac.in
0863 2370444,
040-29559555

# విద్య పర్యాటకం సాంస్కృతికం వ్యాపారం

srmap.edu.in
admissions@srmap.edu.in
Toll Free-1800-599-2233

## విఐటీ–ఏపి రూ.50 లక్షల విరాళం



రూ. 50 లక్షల విరాళం చెక్కును ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి కి అందిసుతున్న డాక్టర్. జి. విశ్వనాథన్ , ఫౌండర్ ఛాన్సలర్ , సియల్వి శివ కుమార్ రిజిస్ట్రార్, డా. శేఖర్ విశ్వనాథన్ వైస్ ప్రెసిడెంట్, డా. శంకర్ విశ్వనాథన్, డా. యస్ వి కోటా రెడ్డి వైస్ ఛాన్సలర్ అఫ్ విట్ ఏపీ

◆ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధికి విఐటి–ఏపి విశ్వవిద్యాలయం రూ. 50 లక్షల విరాళం

**రాజధాని వార్తలు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని విఐటి ఫౌండర్ ఛాన్సలర్ డా. జి. విశ్వనాథన్ కలిశారు . ఈ సందర్భంగా విఐటి విశ్వవిద్యాలయం భారత ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాకమైన ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ గుర్తింపు పొందిందని మరియు విఐటి–ఎపి విశ్వవిద్యాలయ పురోగతిని ముఖ్యమంత్రికి తెలియజేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న కరోనా నివారణ చర్యలకు మద్దతుగా ముఖ్యమంత్రి సహాయనిధికి మొదటి విడతలో 25 లక్షలు అందించగా రెండవ విడతగా ఇటీవల మరో 50 లక్షల రూపాయల విరాళాన్ని అందించినట్లు విఐటి ఫౌండర్ ఛాన్సలర్ డా. జి. విశ్వనాథన్ తెలిపారు.

విఐటి–ఎపి క్యాంపస్, దేశంలోని ఉత్తమ క్యాంపస్‌లలో ఒకటిగా అభివృద్ధి చెందుతుందని అన్నారు 2021–'22 విద్యాసంవత్సరం నుంచి నాన్ ఇంజనీరింగ్ కోర్సులలో జివి స్కాలర్‌షిప్ మరియు రాజేశ్వరి మెరిట్ స్కాలర్–షిప్‌ల క్రింద 50% –100% స్కాలర్–షిప్‌లను జిల్లా టాపర్లు మరియు స్టేట్ టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులు అందిస్తున్నామని ప్రకటించారు .

అమరావతిని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేసే దిశలో పాలుపంచుకుంటున్న విఐటి–ఎపి యాజమాన్యాన్ని, అధ్యాపకులను మరియు సిబ్బందిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రశంసించారు.

వైస్–ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటా రెడ్డి మాట్లాడుతూ, వి.ఐ.టి–ఎపి విశ్వవిద్యాలయంలో అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్ క్రింద బి. టెక్ లో సిఎస్ఇ, ఇసిఇ, మెకానికల్ , బిబిఎలో డిజిటల్ మార్కెటింగ్, ఫిన్‌టెక్, బిజినెస్ అనలిటిక్స్ , పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్ లో ఎంటెక్ సిఎస్ఇ, విఎల్ ఎస్ ఐ, ఎం ఎస్.సి ఫిజిక్స్, కెమిస్ట్రీ, డేటా సైన్స్, డ్యూయల్ డిగ్రీ విభాగంలో బి.ఏ –ఎం ఏ పబ్లిక్ సర్వీస్, బి.ఎస్.సి –యమ.ఎస్.సి డేటా సైన్స్ మరియు 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సులలో బి.ఏ. ఎల్ఎల్‌బి, బిబిఎ. ఎల్ఎల్‌బి, ఎంటెక్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ లను ఏడు వేర్వేరు స్కూల్స్ ద్వారా అందిస్తున్నారు . అవి స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ స్కూల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ స్కూల్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్ సైన్సెస్ ,విఐటి–ఎపి స్కూల్ ఆఫ్ బిజినెస్ , విఐటి–ఎపి స్కూల్ ఆఫ్ లా , విఐటి–ఎపి స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటైస్ ,

విఐటి ఉపాధ్యక్షుడు డాక్టర్ శేఖర్ విశ్వనాథన్ మాట్లాడుతూ విఐటి ఎపి క్యాంపస్‌లో 27 రాష్ట్రాలు 6 దేశాల నుండి 4728 మంది విద్యార్థులు చదువుతున్నారని , అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో 72 స్టూడెంట్ క్లబ్‌లు, అధ్యాయాలు ఉన్నాయని చెప్పారు. విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపర్చడానికి పరిశ్రమ భాగస్వాములతో 14 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని , యుఎస్ఎ, యుకె, ఆస్ట్రేలియా మరియు యూరప్ నుండి 18 భాగస్వామి విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందం కలిగి ఉన్నామని , విదేశాలలో అనేక ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలతో ఈ సంబంధాల ద్వారా, అధ్యాపకుల మార్పిడి కోసం మార్గాలు సులభం అవుతాయని అన్నారు. సెమిస్టర్ అబ్రాడ్ ప్రోగ్రామ్ , అంతర్జాతీయ బదిలీ కార్యక్రమం వంటి వాటిద్వారా 2 సంవత్సరాలు. విఐటి–ఎపి లో మరియు 2 సంవత్సరాలు విదేశాలలో చదివే వీలు కలుగుతుందని తెలియచేసారు. ప్రాంగణ ఎంపికలలో విఐటి–ఎపి విశ్వవిద్యాలయ విద్యార్థులు మొత్తం 559 ఆఫర్లు, 243 సూపర్ డ్రీం మరియు డ్రీం ఆఫర్లతో సగటున 6.28 లక్షలు వార్షిక వేతనంతో ఉద్యోగాలను సాధించారు .

విఐటి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శంకర్ విశ్వనాథన్, విఐటి–ఎపి రిజిస్ట్రార్ డాక్టర్ సిఎల్వి శివకుమార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఏపీలో విద్యా రంగ పురోభివృద్ధి ప్రశంసనీయం

### –ఎన్ఈపీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్



యస్ ఆర్ యం వెబినార్లో ప్రసంగిస్తోన్న డాక్టర్ కస్తూరి రంగన్ పక్కన, ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, వీసీ వి. యస్ రావు, ప్రో. వీసీ డాక్టర్ నారాయణరావు

●సమర్థత గల సీఎం పర్యవేక్షణలో సంస్కరణలు

●దేశ ఔన్నత్యం, జాతీయత, సమగ్రత పెరిగేలా ఎన్ఈపీ

●నాణ్యమైన విద్యా వ్యవస్థ ఏర్పాటుకు రాష్ట్రాలు కృషి చేయాలి.

●ఇటీవల జరిగిన ఎస్ఆర్ఎం సెమినార్లో ఎన్ఈపీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్

**రాజధాని వార్తలు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ లో విద్యారంగ పురోభివృద్ధి కోసం చేపడుతున్న సంస్కరణలు ప్రశంసనీయమని నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2010 ఛైర్మన్ పద్మవిభూషణ్ డాక్టర్ కస్తూరి రంగన్ కొనియాడారు. సమర్థత గల ముఖ్యమంత్రి. ఉన్నత విద్యావంతుడైన మంత్రి ఆదిమూలపు సురేష్ లు ప్రాథమిక, ఉన్నత విద్యను సంస్కరించే దిశగా చేపడుతున్న చర్యలు అభినందనీయమని డాక్టర్ రంగన్ పునరుద్ఘాటించారు.

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ శనివారం ఉదయం '21వ శతాబ్దంలో శక్తివంతమైన సమాజ నిర్మాణం' అన్న అంశంపై దృశ్యమాధ్యమ పద్ధతిలో ప్రత్యేక విశిష్ట ప్రసంగ కార్యక్రమాన్ని నిర్వహించింది. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కస్తూరి రంగన్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. దేశవ్యాప్తంగా విద్యారంగ పురోభివృద్ధికి దోహదపడే పలు అంశాలను ఎన్ఈపీలో పొందుపర్చడం జరిగిందనీ, మల్టీ డీసీ ప్లేనరీ ఎడ్యుకేషన్ అభివృద్ధిలో భాగంగా విద్యార్థుల్లో నూతన సృజన, విజ్ఞానం, క్రమశిక్షణ పెరిగి నూతన విద్యావిధానాన్ని పరిచయం చేశామన్నారు. ప్రాథమిక విద్య స్థాయి నుంచే పాలకుల్లోనూ, ఉపాధ్యాయుల్లోనూ ఇది మొదలు కావాలన్నారు. దేశ ఆర్థిక సాంఘిక స్థితిగతులు మెరుగయ్యే ఉన్నత విద్య ఎంతో అవసరమని డాక్టర్ కస్తూరి రంగన్ పేర్కొన్నారు. దేశంలోని అన్ని యూనివర్సిటీలు సృజన, పరిశోధనలతో కూడిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని అమలు పరచాలని సూచించారు. విద్యా బోధనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ దీని కోసం కృషి చేయాలని కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, త్రీ డీ టెక్నాలజీ, మెషీన్ లెర్నింగ్ కోర్సులను ప్రోత్సహించాలన్నారు. తగరతి గదిలో అత్యంత నాణ్యమైన విద్యాబోధన,

అందుబాటులో ఉండాలన్నదే ఎన్ లక్ష్యంగా డాక్టర్ కస్తూరి రంగన్ పేర్కొన్నారు. నాణ్యమైన విద్యాబోధన, పరిశోధనా రంగాల్లో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ సాధిస్తోన్న ప్రగతి, కృషి అభినందనీయమన్నిడు.

ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య డి. నారాయణరావు అతిథులను ఆహ్వానిస్తూ, యూనివర్సిటీ ప్రగతిని వివరించారు. ఏడాది కాలంలో ఇప్పటికీ పది విశిష్ట ప్రసంగాల సేమనార్లను నిర్వహించిన ఎస్ఆర్ఎం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న శాస్త్రవేత్తలు, నిపుణుల విలువైన ప్రసంగాలను పరిశోధనా రంగ నిపుణులకు పరిచయం చేస్తుందన్నారు. దేశంలో ఉన్న నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ తరహాలో రాష్ట్ర ప్రభుత్వం ఎం ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా స్టేట్ రీసెర్చ్ ఫౌండేషను ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏటా రూ.30 వేల కోట్ల బడ్జెట్లును విద్యా రంగానికి కేటాయిస్తున్నామనీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సారథ్యంలో వినూత్న సంస్కరణలు చేపట్టి విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తున్నామన్నారు. జగనన్న అమ్మ ఒడి, విద్యా దీవెన వంటి ప్రోత్సాహక కార్యక్రమాలను చేపట్టి నిరుపేదలకు సైతం ఉన్నత విద్యను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. మెరుగైన విద్యాప్రమాణాల సాధన, ఉన్నత ఉపాధి అవకాశాల కల్పన దిశగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశంలో మొదటి సారి ఎన్ ఈపీ మార్గదర్శకాలను అమలు చేస్తున్న రాష్ట్రం ఏపీగా మంత్రి పేర్కొన్నారు. సమాజంలో పేదరికాన్ని రూపుమాపే దిశ విద్యావ్యవస్థను ఆధునీకరిస్తున్నామని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపీ.ఎస్ఆర్ఎం యూనివర్సిటీ పనితీరును మంత్రి ప్రశంసించారు.

అనంతరం యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వీఎస్ రావు మాట్లాడుతూ ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీని 'సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్' మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం డాక్టర్ కస్తూరి రంగనకు వీసీ వీఎస్ రావు ఆన్ లైన్ పద్ధతిలో జ్ఞాపికను ప్రదానం చేశారు. అదేవిధంగా ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య

మంత్రి సురేషు "స్పేస్ అండ్ బియాండ్ ప్రొఫెషనల్ వాయిస్ ఆఫ్ కస్తూరి రంగన్' పుస్తకాన్ని ఆన్లైన్ పద్ధతిలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ జనరల్ ప్రెసిడెంట్ డాక్టర్ విజయలక్ష్మి సర్వే ఎస్ఆర్ఎం రిజిస్ట్రార్ వినాయక్ కల్లూరి సీఎస్ హెర్జెడీ డాక్టర్ రఘునాథన్, ప్రొఫెసర్లు డాక్టర్ రంజిత్ పా, డాక్టర్ వినోద్కుమార్, డాక్టర్ పంకజ్ పాఠక్, రవ్వి మహేశ్, వివిధ యూనివర్సిటీల వైస్ చాన్సలర్లు, పరిశోధనా రంగ నిపుణులు, పీహెడీ స్కాలర్లు, ఇంజినీరింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రసంగిస్తోన్న డాక్టర్ కస్తూరి రంగన్ పక్కన ప్రొ.వీసీ డాక్టర్ నారాయణరావు ఉన్నారు.

## ఎపిఎస్ఎస్‌డిసి ఛైర్మన్ గా అజయ్ రెడ్డి



**రాజధాని వార్తలు, తాడేపల్లి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి) ఛైర్మన్ గా కొండూరు అజయ్ రెడ్డి శుక్రవారం 30/07/2021 బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి, విప్ లు కొరుముట్ల శ్రీనివాస్, సామినేని ఉదయభాను, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ) చల్లా మధుసూదన్ రెడ్డి, ఎపిఎస్ఎస్‌డిసి ఎండి ఎన్ బంగారరాజు, ఎమ్మెల్యే గొల్ల బాబురావు, ఎమ్మెల్సీ సీ. రామచంద్రయ్య, వైసీపీ విజయవాడ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు బొప్పన భవకుమార్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రంలోని యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఎపిఎస్ఎస్‌డిసికి ఛైర్మన్ గా పనిచేసే అవకాశం తనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అప్పగించారన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో తన తల్లి ప్రభావతమ్మ రాజంపేట ఎమ్మెల్యేగా పనిచేశారని.. ఇప్పుడు వైఎస్ జగన్ హయంలో ఎపిఎస్ఎస్‌డిసి ఛైర్మన్ గా పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక స్కిల్ కాలేజీ ఏర్పాటు చేయడం అన్నది ముఖ్యమంత్రి విజన్ అని.. ఆయన మానసపుత్రికలైన ఈ స్కిల్ కాలేజీలకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు, భూసేకరణ, డీపీఆర్ కూడా పూర్తయ్యాయన్నారు. వీటిని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి పరిశ్రమల్లో స్థానికంగా ఉండే యువతకు 75శాతం ఉద్యోగ అవకాలు కల్పించాలన్న సీఎం జగన్ ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతామని అజయ్ రెడ్డి చెప్పారు.

ఎపిఎస్ఎస్‌డిసిలో ట్రైనింగ్ పార్ట్ నర్స్ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి అత్యంత పారదర్శకంగా ముఖ్యమంత్రి ఆశయాల మేరకు ప్రతి నిరుద్యోగ యువతకు ఉపయోగపడే కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచ ప్రఖ్యాత ఇండస్ట్రీస్ లో అనుసంధానమై వారి సహకారంతో డిమాండ్ ఉన్న కోర్సులను ఇంజనీరింగ్ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

Reachout to 1 Lakh readers via Rajadhani Vartalu Call us: 94406 62699

## డీఆర్డీవో ఛైర్మన్ తో ఎస్ఆర్ఎం ప్రొఫెసర్లు భేటీ

● దేశ ప్రయోజనకర సాంకేతిక ప్రాజెక్టులపై వివరణ

● యూనివర్సిటీలతో కలిసి డీఆర్డీవో పీహెచీ ప్రోగ్రామ్లు

●రిజిస్టర్డ్ పీహెచ్డీ విద్యార్థులకు డీఆర్డీవో ల్యాబ్లో పనిచేసే అవకాశం

● డీఆర్డీవో ఛైర్మన్ డాక్టర్ జి సతీష్ రెడ్డి వెల్లడి

**రాజధాని వార్తలు, విజయవాడ:** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి చెందిన పలువురు పరిశోధనా రంగ ప్రొఫెసర్లు డీఆర్డీవో ఛైర్మన్ డాక్టర్ జి సతీష్ రెడ్డితో ఇటీవల భేటీ అయ్యారు. యూనివర్సిటీ వీసీ, ప్రో వీసీలు ప్రొఫెసర్ వీఎస్ రావు, ఆచార్య డి నారాయణరావుల నేతృత్వంలో డాక్టర్ సతీష్ రెడ్డిని కలిసిన ప్రొఫెసర్ల బృందం ప్రయోజనకర నూతన పరిశోధనా ప్రాజెక్టుల వివరాలను డాక్టర్ సతీష్ రెడ్డికి వివరించారు. ముందుగా యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య నారాయణరావు ఏడాది కాలంగా డాక్టర్ సతీష్ రెడ్డి సాధించిన విజయాలతో పాటు డీఆర్డీవో ప్రగతిని వివరించారు.

అనంతరం ప్రొఫెసర్ రంజిత్ తాపా కంప్యూటేషనల్ మెటీరియల్స్ జీనోమ్ ప్రాజెక్టును సతీష్ రెడ్డికి వివరించారు. సాంప్రదాయ పద్ధతులతో పోల్చితే డిజైన్, అభివృద్ధి, కొత్త ఫంక్షనల్ మెటీరియల్స్ యొక్క ఆవిష్కరణలను చాలా రెట్లు వేగంగా, తక్కువ ఖర్చుతో ఎలా పూర్తి చేయాలో వివరించారు. అనంతరం ప్రొఫెసర్ వినోదక్కుమార్ అల్యూమినియం, మెగ్నీషియం ఆధారంగా ఫోమ్ (నురుగు) గురించి చేపట్టిన ప్రాజెక్టుల ప్రదిపాదనలను వివరించారు. యూనివర్సిటీకి చెందిన మరో ప్రొఫెసర్ డాక్టర్ జస్విందర్ సింగ్ కూడా త్రీడీ ప్రింటింగ్ చేత తయారు చేసిన హృదయనాళ స్టెంట్ల ప్రాజెక్టును సతీష్ రెడ్డికి వివరించారు. ఈ ప్రాజెక్టుల వివరాలను ఆసక్తిగా విన్న డీఆర్డీవో ఛైర్మన్ సతీష్ రెడ్డి ప్రొఫెసర్లకు పలు సూచనలు చేశారు. ప్రయోగాత్మక సహకారాల కోసం హైదరాబాద్ లోని స్మార్ట్ మెటీరియల్స్ యంగ్ సైంటిస్ట్ ల్యాబోరేటరీని సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా డీఆర్డీఎల్ హైపర్ సోనిక్ విండ్ టన్నెల్లై పనిచేస్తున్న శాస్త్రవేత్తలతో గణన నమూనాల గు చర్చించాలని ప్రొఫెసర్ సత్యమోద్క సూచించారు.



యూనివర్సిటీలతో కలిసి పీహెచ్డీ కార్యక్రమాలు దేశంలోని వివిధ యూనివర్సిటీలతో కలిసి డీఆర్డీవో పీహెచ్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు సతీష్ రెడ్డి తెలిపారు. డీఆర్డీవో శాస్త్రవేత్తలు కో గైడ్లుగా వ్యవహరిస్తారని చెప్పారు. అదేవిధంగా కొత్తగా పట్టబద్రులైన విద్యార్థులు, రక్షణ సంబంధిత అంశాలపై పరిశోధనలు చేసే ఇంక్యుబేషన్ కేంద్రాలకు డీఆర్డీవో నిధులు సమకూరుస్తుందన్నారు.

ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ వీఎస్ రావు, ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య నారాయణరావులు సతీష్ రెడ్డిని దుశ్శాలువాతో గౌరవించారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీతో పలు ప్రాజెక్టులకు సంబంధించి డీఆర్డీవో సహకారం అందిస్తుందని సతీష్ రెడ్డి హామీ ఇచ్చినట్లు డాక్టర్ నారాయణరావు తెలిపారు. ఈ భేటీలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కల్లూరి వినాయక్, సీఎఫ్ఎవో సుమ, పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com